నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం 16
మార్చి 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

◆ విట్స్ కళాశాల విద్యార్థినీవిద్యార్థులతో వి.పి.ఆర్ ఇంటరాక్షన్
◆ తొలిసారిగా ఓటు వేస్తున్న అందరూ విచక్షణతో ఆలోచించాలి
◆ పరిశ్రమలు రావాలన్న ఉద్యోగాలు కావాలన్నా.. యువత చంద్రబాబు నాయుడు కే ఓటు వేయాలి

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే

# ఉజ్వల భవిష్యత్తు - వి పి ఆర్







కావలి,మేజర్‌న్యూస్:ఓటు బలమైన ఆయుధమని, దాన్ని విచక్షణతో ఉపయోగిస్తేనే సత్ఫలితాలు వస్తాయని రాజ్యసభ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావలిలోని వి.ఐ.టి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 2000 మంది విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన మై ఫస్ట్ ఓట్ ఫర్ సి.బి.ఎన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి, కావ్య కృష్ణారెడ్డికి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలకు రాగానే తన కాలేజీ రోజులు గుర్తుకు వచ్చాయని అన్నారు. తాను కూడా విద్యార్థి దశ నుంచే వచ్చానని తెలిపారు. ఈ వయసులో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయని వివరించారు. ఇక కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి వి.పి.ఆర్ అభినందనలు తెలియజేశారు. ఓటు అనేది ఆయుధమని, దాన్ని విచక్షణతో ఉపయోగిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇప్పుడు వేసే ఓటు వచ్చే 5 ఏళ్ల భవిష్యత్తును నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావాలన్నా, యువతకు ఉద్యోగాలు దక్కాలన్నా విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలవాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఉపాది కల్పనలో కీలకం పారిశ్రామిక రంగం అని, పరిశ్రమలు రావాలంటే వ్యవస్థీకృత విధానాలు అమలు చేసే నాయకత్వం ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి వారి తల్లితండ్రులకు చంద్రబాబు నాయుడు విజన్ గురించి, ఆయన సీఎం అయితే జరిగే మేలును గురించి వివరించి సైకిల్ కు ఓటు వేసేలా ప్రోత్సహించాలన్నారు.

ఈ ఎన్నికల్లో టీడీపీ ఎంపీగా తనను, ఎమ్మెల్యే గా కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాలేపాటి సుబ్బానాయుడు, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రేయ శర్మ, డాక్టర్ నాగం శేషయ్య, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలం రెడ్డికి దారెటు..!?

**- దినేష్ రెడ్డికి వైకాపా గాలం.!!**



బుచ్చిరెడ్డిపాలెం ,మేజర్ న్యూస్ : రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కాదు. ప్రస్తుత రాజకీయాల్లో ఏ రోజు ఏ పార్టీలో ఉంటారో అంతుచిక్కని పరిస్థితి. ఎన్నికల సమీపిస్తున్న కొద్ది రాజకీయాల మెడలో కండువలు మారుతుంటాయి. ఆశించింది జరగకుంటే.. ఎలాంటి నిర్ణయానికైనా నేటి నాయకులు సిద్ధపడుతుంటారు. ఇదే పరిస్థితి జిల్లాలోని కోవూరు నియోజకవర్గంలో తలెత్తబోతోంది. నిన్న మొన్నటి వరకు కోవూరు టిడిపి అభ్యర్థి నేనే అంటూ.. ప్రచారం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తనయుడు. కోవూరు ఇంచార్జ్

మిగతా 2లో

## వైఎస్ఆర్సీపీకి అడ్డాగా గ్రామీణ ప్రాంతాలు

**- వామపక్షాల అడ్డాలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు బ్రహ్మరథం**

**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు బ్రహ్మరథం పట్టిన సౌత్ మోపూరు ప్రజలు - యువత భారీ బైక్ ర్యాలీతో స్వాగతం**



నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్..... ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే గ్రామాలు అభివృద్ధి ప్రగతి సాధిస్తున్నాయని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. నిత్యం గ్రామాల అభివృద్ధిని ఆకాంక్షించే వ్యక్తులు కావాలా...?? అనునిత్యం ప్రజల్లో, గ్రామాలలో వివాదాలు సృష్టించే అభివృద్ధి నిరోధకులు కావాలో...?? ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. కేవలం 10 నెలల్లోనే సౌత్ మోపూరు గ్రామ అభివృద్ధికి 1 కోటి 14 లక్షల రూపాయల

మిగతా 2లో



## ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం

2

## వైకాపాకు "వంటేరు" గుడ్ బై.. !!

**- పార్టీలో గౌరవం దక్కలేదని మనస్థాపం**

**- నేడు టిడిపిలో చేరనున్న వేణుగోపాల్ రెడ్డి**



2

# ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం

**- ఎన్నికల నోటిఫికేషన్ నుంచి పోలింగ్ ముగిసే వరకు బాధ్యతగా పనిచేయాలి - జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ ముగిసే వరకు బాధ్యతా యుతంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్ నుంచి రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సెక్టోరల్ పోలీస్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నందున, నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు సెక్టోరల్ అధికారులు అత్యంత అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్ లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ కు ముందు, పోలింగ్ జరిగేటప్పుడు, పోలింగ్ తరువాత ఈ మూడు ప్రక్రియలు చాలా ప్రధానమని, అలాగే ఈవీఎంల మేనేజ్మెంట్ పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్లకు డోర్ టు డోర్ ఓటరు స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా అందించే బాధ్యత సెక్టోరల్ ఆఫీసర్లదే అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అప్పగించే ఈవీఎంలు, స్టేషనరీ నుంచి పోలింగ్ ముగిసిన తర్వాత డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద అందించే ప్రక్రియ వరకు సెక్టోరల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యత అన్నారు. అన్ని రకాల సర్టిఫికెట్లను పూర్తిగా చెక్ చేసుకుని రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు.

సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు ఏ చిన్న సమస్య ఏర్పడిన ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు తెలిపి, తగిన పరిష్కారం చేయాలన్నారు. తమ పరిధిలోని సెక్టోరల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు.

ఎన్నికల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందుగానే పూర్తి చేసుకునేలా సన్నద్ధం కావాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసేలా తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ లవన్న, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ పసుపులేటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీకి అడ్డాగా గ్రామీణ ప్రాంతాలు

నిధులు మంజూరు చేయించి పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం సంతోషంగా ఉందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలం సౌత్ మోపూరు గ్రామపంచాయతీ పరిధిలోని శుక్రవారం సాయంత్రం పలు అభివృద్ధి నిర్మాణ పనులకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. సౌత్ మోపూర్ గ్రామంలో 8 లక్షల రూపాయలు నిధులతో నిర్మించిన స్మశాన వాటిక ప్రహరీ గోడ, 58 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సైడు కాలువలు, సీసీ రోడ్లు, 26 లక్ష రూపాయలు నిధులతో నిర్మించిన బీసీ బాలుర హాస్టల్ మెయింటెనెన్స్ అభివృద్ధి పనులు, రూ. 5 లక్షల నిధులతో దళితవాడలో నిర్మించిన మండపం, 5 లక్షల రూపాయలు నిధులతో ఓసీ కమ్యూనిటీకి సంబంధించిన మండపం, మొగళ్లపాలెం గ్రామంలో 12 లక్ష రూపాయలు నిధులతో నిర్మించిన సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి నిర్మాణ పనులకు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. ముందుగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి శ్రీ శ్రీ మోపురమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా వివాదాహితుడుగా పేరుగాంచిన రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి సౌత్ మోపూరు గ్రామస్తులు అపూర్వ ఘన స్వాగతం అందించారు. 200 మోటార్ బైకులతో యువకులు భారీ ర్యాలీచేపట్టారు. ఇప్పటివరకు ఏ ఇతర పార్టీల రాజకీయ నాయకులకు అందని ప్రజాదరణ అజాతశత్రువు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి లభించడం గమనార్హం. వందలాదిగా విచ్చేసిన ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. సౌత్ మోపూరు గ్రామం నుండి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆ గ్రామస్తులు స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం సౌత్ మోపూరు గ్రామంలో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలను ఉద్దేశించి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదరికన్ని తగ్గించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వైస్సార్సీపీ రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పేద ప్రజల అభ్యున్నత కోసం సీఎం జగనన్న చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. మహిళల పక్షపాతీగా ముఖ్యమంత్రి ప్రతి పథకంలోను, నామినేటెడ్ పదవులను, రాజకీయ రంగాల్లోనూ జగన్మోహన్ రెడ్డి అగ్ర భాగం కల్పించారని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఎప్పుడైతే గ్రామాలలో పేదరికం తగ్గుతుందో గ్రామీణ ప్రాంతాలు మననీయంగా అభివృద్ధి చెందుతాయని భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. గడిచిన పది నెలల కాలంలోనే సౌత్ మోపూరు గ్రామంలో రెండు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సౌత్ మోపూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసేందుకు చేసిన నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సీనియర్ సిపిఐ నాయకులు మముదుల దశర రామయ్య నివాసంకు చేరుకొని ఆయనను పరామర్శించారు. సిపిఐ సీనియర్ నేత దశరథ రామయ్య ఆరోగ్యంపై స్వయంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. పొరపాటున వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థ రద్దు అవుతుందని, పేద ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు సగం మేరకు ఆగిపోవడం ఖాయమని ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని పేద ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్ఆర్సీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిలను ప్రజలు మనస్ఫూర్తిగా ఆశ్చర్యంచాలని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించేందుకు సౌత్ మోపూర్ కు విచ్చేసిన తనకు పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరికి పేరుపేరునా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాల్లెం సుదీర్ కుమార్ రెడ్డి, జిల్లాబీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, రూరల్ మండలం జెసిఎస్ కన్వీనర్ చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్, సౌత్ మోపూర్ వైఎస్ఆర్సిపి నాయకులు బండ్ల రాజేంద్రప్రసాద్, కరీం భాషా, ఎస్.కె మస్తాన్ సాహెబ్, జాన మస్తానయ్య, దొడ్డిక మురళి, జి సుధాకర్, ఎం రఘురామయ్య, తిరుపాల్, శేఖర్, బి.నాగరాజు, రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ సెక్రటరీ సీహెచ్ హరిబాబు యాదవ్, మండల వైసీపీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులతోపాటు జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, పాతపాటి ప్రభాకర్, శ్రీధర్ నాయుడు, వల్లభనేని రమణమ్మ, స్థానిక వైఎస్సార్సీపి నాయకులు కార్యకర్తలు సీఎం జగనన్న అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన

**వరికుంటపాడు మేజర్ న్యూస్..** మండల పరిధిలోని గణేశ్వర పురం గ్రామంలో శుక్రవారం గ్రామ ఖసర్పంచ్ వడ్లపల్లి తిరుపతయ్య ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు బాదం వెంకట నారాయణరెడ్డి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాతపూడి విజయమ్మ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గణేశ్వర పురం గ్రామానికి 20 లక్షలు, నరసింహ పురం గ్రామానికి 10 లక్షలు రామదేవులపాడు గ్రామానికి 10 లక్షలతో గ్రామలలో సిమెంట్ రోడ్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగాంతంగా జరుగుతున్నాయని అందులో భాగంగానే తమ పంచాయతీకి నిధులు మంజూరుఅయ్యాయని నియోజకవర్గం సమన్వకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి చొరవ సహకారం మరువలేనిదని ఆమె అన్నారు.

# పోలం రెడ్డికి దారెటు..!?

పోలంరెడ్డి దినేష్ రెడ్డికి ఆ పార్టీ షాక్ ఇచ్చింది. దీంతో ఆయన మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పోలంరెడ్డి అభిమానులు అలజడి రేగింది. గత రెండేళ్లుగా కష్టపడ్డ దినేష్ రెడ్డికి కాకుండా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఇవ్వడం పట్ల ఆయన వర్గం ఆందోళనకు దిగింది.

**- దినేష్ రెడ్డికి వైకాపా గాలం..!**

పోలంరెడ్డి దినేష్ రెడ్డికి టికెట్టు దక్క లేదని తెలిసి పెద్ద ఎత్తున ఆయన అభిమానులు రామ్మూర్తి నగర్ లోని ఆ నివాసానికి చేరుకున్నారు. అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా అయిన పోటీ చేయాలని కార్యకర్తలు పట్టు పట్టినట్లు సమాచారం. ఇలా ఉంటే దినేష్ రెడ్డికి వైకాపా గాలం వేసినట్లు విశ్వసనీయ సమాచారం. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కార్యాలయం నుండి ఆయనకు పిలుపు వచ్చినట్లు కూడా విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో పోలంరెడ్డి నిర్ణయం ఎలా ఉంటుందో అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# వైకాపాకు" వంటేరు" గుడ్ బై.. !!

**కావలి ,మేజర్ న్యూస్ :** జిల్లాలో అధికార పార్టీకి దెబ్బ మీద దెబ్బ పడుతోంది. బలమైన నాయకులు ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్నారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో 2014 నుండి ఆయన పనిచేశారు. గత పది ఏళ్లుగా ఆయనకు ఆ పార్టీలో ఎలాంటి పదవులు దక్కలేదు. గడిచిన రెండు ఎన్నికల్లోను వంటేరు పార్టీకి సేవలు అందించారు. అయితే 2024 ఎన్నికల్లో ఆయన కావలి ఉదయగిరి నియోజకవర్గాల్లో పోటీచేయాలని భావించారు. ఆ దిశగా ప్రయత్నాలు చేశారు. కానీ అధిష్టానం ఆయనకు ఎలాంటి అవకాశం కల్పించలేదు. దీంతో వంటేరు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆయన అభిమానులు సూచన మేరకు పార్టీని వీడెందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. వేణుగోపాల్ రెడ్డి టిడిపిలో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో సంప్రదించినట్లు సమాచారం. శనివారం విపిఆర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి లో చేరనున్నారు.

# గ్రూప్ - 1 పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

**- పరీక్షా కేంద్రాల్లో అన్ని ముందస్తు చర్యలు**

**- ఏపీపీఎస్సీ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి**

**నెల్లూరు మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఈనెల 17న జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ 1 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని డిఆర్ఓ లవన్న అధికారులను ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లో ఎస్ ఆర్ శంకరన్ హాలులో గ్రూప్-1 పరీక్షలు నిర్వహణపై సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో డిఆర్ఓ లవన్న, ఏఎస్పీ సౌజన్య, ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారులు ఆరోగ్య రాణి, ఆర్ సునీత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 13 పరీక్ష కేంద్రాల్లో ఈనెల 17న ఉదయం, మధ్యాహ్నం నిర్వహించే గ్రూప్ 1 పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 6954 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు మొదలగు అన్ని వసతులు తప్పనిసరిగా ఉండేలా ముందుగా పరిశీలించాలని సూచించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని, విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలని, ఏపీపీఎస్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లయజనింగ్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సూర్య
శనివారం 16 మార్చి 2024

## సమాఖ్య సర్వసభ్య సమావేశం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్** :-బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో జరిగినటువంటి 8వ వార్డు 9వ వార్డు మరియు 18వ వార్డు, బుచ్చి సమాఖ్య 3,4 సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి గారు... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పటాన్ నస్రిన్ గారు, 9వ వార్డు కౌన్సిలర్ వెంకట శివ కుమార్ రెడ్డి గారు, 18 వ వార్డు కౌన్సిలర్ మోర్ల జయంతి గారు, పొదుపు సి ఓ నర్మదా గారు, ఆర్పీలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు...

## దాతల సహకారంతో

## పాఠశాలలో మజ్జిగ చలివేంద్రం.



**బోగోలు మేజర్ న్యూస్:-** మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండ బిట్రగుంట నందు బెంగుళూరు కి చెందిన పారిశ్రామికవేత్త సంజయ్ రవి కొండా దాతృత్వంలో మండలంలోని మూడు పాఠశాలల్లో, కొండ బిట్రగుంట, పాత బిట్రగుంట (ఎస్సీ), కడనూతల (ఎస్సీ )నందు విద్యార్థులు వేసవి తాపం తట్టుకునేందుకు మజ్జిగ చలివేంద్రాలను ఎంఈఓ 1 పి.ఎల్ నరసింహారావు ఎం జయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ లు మాట్లాడుతూ దాతల సహకారంతో 22 సంవత్సరాల నుండి పాఠశాలల్లో మజ్జిగ చలవేంద్రలను నిర్వహిస్తున్న ఎం. ప్రసాదరావును అభినందిస్తూ దాత సంజయ్ రవి కొండ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కనకారావు,ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం ఆచారి,సహొపాధ్యాయిని డి. విజిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు

## సర్పంచ్ శంకుస్థాపనలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ ఎన్ సృజన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు వింజమూరులోని ఐదవ సచివాలయ పరిధిలో 10 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం కు నేతాజీ వికాస్ కళాశాల ప్రాంతంలోని నేతాజీ నగర్ లో విరాట్ నగర్ లో డ్రైన్లు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన విధమైన సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వ నిధుల మంజూరును బట్టి ప్రాధాన్యత కలిగిన ప్రదేశాలలో మురుగు కాలువలు సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వనిపెంట వెంకటసుబ్బారెడ్డి సూరం వెంకటేశ్వర్ రెడ్డి ఎం రాజారెడ్డి ఎన్ రాయుడు తదితరులు ఉన్నారు

# 25వ డివిజన్లో మాతంగి కృష్ణ ఎన్నికల ప్రచారం......

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 25 వ డివిజన్ బుజబుజ నెల్లూరు లో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సి సెల్ మాతంగి కృష్ణ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.
ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాతంగి కృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని ప్రలోభాలకు బెదిరింపులకు కాలం చెల్లిందని, వైసిపికి రోజులు దగ్గర పడ్డాయని , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భయపడవద్దనితెలిపారు, ఈ రాక్షస పాలన నుంచి విముక్తి పొందాలంటే ప్రతి ఒక్కరూ కష్టించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తద్వారా రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాబోయేది జనసేన, తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు ఈ కార్యక్రమంలో 66 వ బూతు కన్వీనర్లు కొత్త చిన్న ఆంజనేయులు. 64వ బూతు కన్వీనర్ మోటిపల్లి బాలకృష్ణ యాదవ్ 68 వ



బూతు కన్వీనర్ షేక్ సిద్దయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆటో ఫైనాన్స్ అధినేత %వీ ా% నాయుడు గారు బీసీ సెల్ ఉపాధ్యక్షులు మల్లీ సుబ్బరాయుడు గారు తెలుగు యువత నాయకులు వల్లూరు మహేష్ సురేంద్ర మహిళా నాయకురాలు షేక్ పర్వీన్ షేక్ సునాని. షేక్ సుభాని టిడిపి నాయకులు షేక్ మునీర్ కార్యకర్తల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 30వ డివిజన్ నుండి 50 మంది మహిళలు వైసీపీలో చేరిక

### పార్టీ కండువా కప్పి వైసీపీలోకి

### ఆహ్వానించిన రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 30వ డివిజన్ వైయస్సార్ నగర్ కు చెందిన పంజాక్షం వసంతమ్మ వారి మిత్ర బృందం 50 మంది మహిళలతో శుక్రవారం నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీల చేరిన వారికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పివైస్సార్సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వైయస్సార్ నగర్ చెందిన పంజాక్షం వసంతమ్మ వారి మిత్రబృందాన్ని రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో వారందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందించి అండగా ఉంటామని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన పంజాక్షం వసంతమ్మ వైసీపీ



ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. 30వ డివిజన్ వైఎస్ఆర్సీపీ నాయకులు వీరప్ప రెడ్డి నారాయణరెడ్డి, ముత్తంగి రామయ్యల ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి, చిన్న, రత్తయ్య, అనిల్, రత్నమ్మ, ప్రవీణ్ తదితరులతోపాటు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 33 వ డివిజన్ నుంచి టిడిపిలో చేరికలు

### - జిల్లాలోని అన్ని స్థానాలలో టిడిపి కూటమి గెలుస్తుంది.

### - నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్, వెంగళరావు నగర్ కు చెందిన పెళ్లకూరు సుబ్బరాయుడు, షేక్ రమీజ్, నక్కా శ్రీనివాసులు, రవి కుమార్, క్రాంతి కుమార్, పద్మ, శాంతి వీరి మిత్రబృందం నేడు నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రూరల్ నియోజకవర్గంలో వాడవాడలా వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ముఖ్యంగా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు చాలామంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని, వారందరిని పార్టీలోకి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో వైసీపీ ని ఇంటికి సాగనంపి, తెలుదేశం



పార్టీ, జనసేన పార్టీ కూటమి ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10కి 10 ఎమ్మెల్యే స్థానాలు, 2 ఎమ్.పి. స్థానాలు టిడిపి కూటమి ఘనవిజయం సాదించబోతుందన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జులు మన్నెం పెంచల నాయుడు, జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు కరణం హజరత్ నాయుడు, మెట్టు క్రాంతి, రాజేష్ చౌదరి, గుడ్డేటి శ్రీనివాసులు, రత్నం, గాలి సామ్యూల్, చెంచు రెడ్డి, తులసి, మౌలాలి, మురగ, అశోక్, అరవ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 40సంవత్సరాలనుండి ఉదయగిరి సామ్రాజ్యన్ని అంటిపెట్టుకొని ఉన్నాము - మేకపాటి రాజగోపాల్ రెడ్డి.

**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి వింజమూరు పర్యటనలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం చెల్లించే విధంగా టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, చొరవ తీసుకోని కొలతల ప్రకారం గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేసేరు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా వాళ్ళ అకౌంట్ కి జమ చేసే విధంగా అధికారులు ఉపాధి కూలీలకు భరోసా కల్పించాలని కోరేరు. ఈ ఎండాకాలంలో ఉపాధి కూలీల పని సమయాన్ని తగ్గించలని ఎండ తీవ్రత వలన కూలీలు అస్వస్థతకు గురి అవుతారు కాబట్టి సమయాన్ని తగ్గించి వేతనం పెంచాలని ఆయన కోరేరు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూసుకోవలనీ హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మద్దూరి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సొసైటీ చైర్మన్ మధు రెడ్డి



విజయకుమార్ రెడ్డి మద్దూరు బాలకృష్ణారెడ్డి ఇతర వైసీపీ నాయకులు ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు

### మహిళలకు పౌష్టికాహారం అత్యంతావశ్యకం

### -సిడిపివో సునీలత



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మహిళలకు , ప్రధానంగా గర్భిణీలు, బాలింతలు,కిశోరబాలికలు, చిన్నారులకు పౌష్టికాహారం అత్యంతావశ్యకమని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం వాసిలిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వ నిర్ణయానుసారం, ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్‌డైరెక్టర్ ఆదేశాలమేరకు పోషణ్‌పక్వాడ్ అవగాహనా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కె.నారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తల ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సుకు సిడిపివో సునీలత అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన పౌష్టాకాహార ప్రదర్శన, వేసిన ముగ్గులను ఆమె పరిశీలించారు. అనంతరం సునీలత మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు, కిశోరబాలికలు, చిన్నారులకు రక్తహీనత లేకుండేలా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిరుధాన్యల్లో మరింత పోషకవిలువలున్నాయని, వాటిని తీసుకుంటే మంచి ఆరోగ్యం సమకూరుతుందని ఆమె పేర్కొంటూ చిరుధాన్యాల్లో ఎలాంటి విటమిన్లు ఉంటాయనేది వివరించారు. పౌష్టికాహారం, చిరుధాన్యాల గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలకు అవగాహన పెంపొందించాలని ఆమె సూచించారు. మహిళలందరూ ఈవిషయమై తగిన అవగాహన పొందాలని, అందుబాటులోని పోషకవిలువల ఆహారాన్ని వినియోగించుకునేలా అలవాటు చేసుకోవాలని, తగిన మార్పు రావాలని సిడిపివో పేర్కొన్నారు. సూపర్‌వైజర్ నారాయణమ్మ ప్రసంగిస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, పౌష్టికాహారాన్ని గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు సక్రమంగా అందించాలని, క్రమం తప్పకుండా పాలు, కోడిగ్రుడ్లు, బాలసంజీవని, వైఎస్ఆర్‌కిట్లను అందించాలని రత్నమ్మ కోరారు. సమాజంలోని మహిళలంతా చైతన్యవంతులై చిరుధాన్యాల వలన ప్రయోజనాలు గుర్తించి వాటిని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈసందర్భంగా గృహసందర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి.నరసమ్మ, జె.వెంకటలక్ష్మి, సరస్వతి, అంగన్‌వాడీ సహాయకులు, పలువురు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోరబాలికలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మనుమరాలిపై తాత కొడవలితో దాడి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరుపట్టణంలో కందివీధిలో వెంకటే శ్వర్లు అనే 62ఏళ్ళ వ్యక్తి స్వయానా తన మనుమరాలు స్వప్న(22)పై కొడవలితో దాడిచేసిన సంఘటన శుక్రవారం జరిగింది. స్వప్న తండ్రి శేషగిరిరావుతో వెంకటేశ్వర్లుకు ఆస్థితగాదాలున్నాయని, ఆయనపై దాడిచేయాలని మూడురోజులుగా యత్నించారని, తీరా ఆయనలేకపోగా కుమార్తె స్వప్నపై కత్తితో దాడిచేశాడని ఇరుగుపొరుగువారు, బాధితురాలి తల్లి పేర్కొన్నారు. గాయపడిన స్వప్నను చికిత్సకై హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. స్వప్నపై ఆస్థితగదాల కక్షతో వెంకటేశ్వర్లు దాడిచేశారా, లేక మతిభ్రమించి దాడికి పాల్పడ్డాడా అని అక్కడివారు చర్చించుకుంటున్నారు. పోలీసుల విచారణతో స్పష్టం కావాల్సి ఉంది.

# భవనాలన్నీ పునాదులకే పరిమితం









### -పాతభవనాలు కూల్చివేత.. కలప అన్యాక్రాంతం...

### -చెరువులో చేపలు స్వాహా

### -చర్యలులేని అధికారం... అందుకే ఇష్టారాజ్యం...

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం వాసిలిలో ఎన్నితప్పిదాలున్నా, ఫిర్యాదులు చేస్తున్నా, పత్రికలు ఘోషిస్తున్నా అధికారులు మాత్రం విచారణలు జరుపుతున్నారే కానీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఎందుకింత ఉదాసీనత, ఇందులో ఏమిటి కిటుకు, కిరికిరి అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఆ గ్రామంలో తప్పిదాలపట్ల విచారణలు అంటారే తప్ప ఎలాంటి చర్యలు ఉండడం లేదని, అధికారులకెందుకింత ఉదాసీనత అనేది అర్థం కావడం లేదని పలువురు గ్రామస్థులే వ్యాఖ్యానిస్తున్నారు. ఆగ్రామంలో పాఠశాల,పంచాయతీకార్యాలయం, పాలకేంద్ర భవనాలు ధ్వంసం చేసినా, వాటిలో కలపను అన్యాక్రాంతంచేసినా, అందుకు ఎలాంటి అనుమతులు లేకున్నా, ఈభవనాలనుండి తొలగించిన శకలాలను ఎఫ్‌డిఆర్ నిధులతో వేసే రోడ్డుకు తోలినా ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. సమీపంలోని వెంకట్రావుపల్లి, నరసాపురం సమీపంనుండి వందలాది ట్రాక్టర్ల మట్టిని ఎలాంటి అనుమతిలేకుండా తరలించినా, సచివాలయం, ఆర్‌బికె కార్యాలయాల భవనాల పనులు మూడేళ్ళ క్రితం చేపట్టి పునాదులకే పరిమితం చేసినా, ఆభవనాలకు సంబంధించి సిమెంటును అన్యాక్రాంతం చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ఇదిలా ఉండగా ఆగ్రామ చెరువులో దాదాపు 10లక్షల రూపాయల విలువగల చేపలను అక్రమంగా పట్టించి సొమ్ముచేసుకున్నా కూడా ఎవరికీ పట్టలేదు. ఆగ్రామ సర్పంచ్ వైసిపి కాగా ఆమెను దూరంచేస్తూ అదే పార్టీకి చెందిన ఓ వైసిపి నాయకుడు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తూ ఈభవనాలను కూల్చినా, కొత్తభవనాలు పునాదులకే పరిమితం చేసినా, చేపలను కొల్లగొట్టినా, అధికారులు చూసీచూడనట్లుగా మౌనందాల్చడం, ఏదేని పత్రికల్లో ఈఅంశాలు ప్రచురితమైనపుడు తూతూమంత్రంగా విచారణలు జరపడమే తప్ప ఎలాంటి చర్యలు లేనేలేవు. దాంతోపాటు ఆగ్రామ ఉన్నత పాఠశాలకు 3గదులు దాదాపు 90లక్షల రూపాయలతో మంజూరుకాగా హైస్కూల్లో పనులు ప్రిరంభించిన రెండవరోజే ఆ నాయకుడు నిలిపివేసి గ్రామంలో భవనాలు తొలగించబడిన ప్రాథమిక పాఠశాల ఆవరణలో భవనాల నిర్మాణానికి పనులు ప్రారంభించి అక్కడ కూడా పునాదులకే పరిమితం చేశారు. జాతీయరహదారిపై వాసిలి బస్టాండు వద్ద హైస్కూలు ఉండగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద తరగతి భవనాలు నిర్మించడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానించినా పట్టుబట్టి పనులు ప్రారంభించి సచివాలయం, ఆర్‌బికెల్లాగే పునాదులకే పరిమితం చేశారు. గ్రామంలో సచివాలయం మా5తం మూడేళ్ళుగా ఒక అద్దె భవనంలో నిర్వహిస్తుండగా నెలకు 3వేల రూపాయల అద్దె చెల్లిస్తుండగా ఏడాదికి 36వేలు, ఇప్పటివరకు 1,08,000రూపాయలు చెల్లించారు. కొత్త భవనాలు పునాదులవరకే ఉండడంతో అవి ఎప్పటికి పూర్తవుతాయో, ఈ అద్దె ఇంకెన్నాళ్ళు చెల్లించాలో అంటూ గ్రామస్థులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆగ్రామ దళిత మహిళా సర్పంచ్‌కు ఆనేతకానీ, అధికారులుకానీ, సిబ్బందికానీ సహకరించేపరిస్థితి లేదని, తన సంతకాలు ఫోర్జరి చేశారని, కొన్నిదపాలు ప్రోటోకాల్ పాటించలేదని ఆమె పలుదపాలు జిల్లా,మండల అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేనందున పార్టీ కార్యక్రమాలకు గత కొంతకాలంగా దూరంగా ఉంటూ ఏదో కార్యాలయానికి వెళుతూ ఆమె చేసిన పనులకు కూడా నిధులు రాకుండా ఆనేత అడ్డుపడుతున్నా ఏమీచేయలేక, ఎవరిసహకారం లేక లోలోన మదనపడుతూ ఉంది. పునాదులకే పరిమితమైన భవనాలకు సంబంధించి సిమెంటు ముందుగానే తీసుకొని అన్యాక్రాంతం చేశారని, దాదాపు 20లక్షల రూపాయల నిధులు కూడా పొందారని చెబుతున్నారు. ఈ ఆరోపణలు, సర్పంచ్‌కు సహాయనిరాకరణ , అనుమతిలేకుండా భవనాల కూల్చివేత, కలప అన్యాక్రాంతం, చేపలు కొల్లగొట్టడం తదితరాల గురించి ఆయా సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకెళితే విచారణ జరుపుతాం, చర్యలు తీసుకుంటాం అంటారేకానీ అలాంటి పరిస్థితే కానరావడం లేదు. కొన్నిదపాలు విసిగిపోయిన దళితమహిళా సర్పంచ్ అసలు తనకు ఈ సర్పంచ్ పదవి అవసరమా అన్పిస్తుందని, సిబ్బంది కూడా తనను ఖాతరుచేయడంలేదని, దళితసర్పంచ్‌ననే చులకనగా లెక్కచేయడం లేదని బాధపడడంతోపాటు జిల్లాకలెక్టరుకు కూడా స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. విచారించాలని కలెక్టర్ స్థానిక ఇవోపిఆర్‌డికి పంపగా ఇంకేముంది యధారాజాతథాప్రజ అన్నచందంగా మూలనబడింది. భవనాల నిర్మాణాలంటూ దాదాపు 2వేల బస్తాల సిమెంటు ప్రభుత్వం సరఫరాచేయగా అందులో పెద్దమొత్తంలో సిమెంటును అన్యాక్రాంతం చేశారని, కొంత సిమెంటు గడ్డకట్టేంతవరకు వినియోగించలేదని గ్రామంలో ఆరోపణలు వెల్లువెత్తగా సంబంధిత అధికారులు విచారణ జరిపారని, ఎలాంటి చర్యలు లేవని గ్రామస్థులు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈవిషయమై మేజర్‌న్యూస్ పదేపదే అధికారుల దృష్టికి తెచ్చినా కుంటిసాకులతో దాటవేశారు. ఆరోపణలు వచ్చినపుడు తూతూమంత్రంగా విచారణలు జరపడమేతప్ప ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఉన్నతాధికారులు కూడా ఎందుకు ఉదాసీనంగా ఉంటున్నారో అని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

## బైపాస్‌రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి -సిపిఎం డిమాండ్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరూముంబాయి రహదారినుండి ఆత్మకూరు పట్టణంవరకు ఉన్న బైపాస్‌రోడ్డు గుంటలమయమై అత్యంత దయనీయంగా ఉందని, వెంటనే మరమ్మత్తులు చేట్టాలపి స్థానిక సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు స్థానిక పంచాయతీరాజ్ డియి కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈరోడ్డు రెండేళ్ళుగా బాగా దెబ్బతిని వాహనకారులు, ప్రయాణీకులు, పాదచారులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని, రోడ్డు నిర్మాణం పేరుతో తూతూమంత్రం వ్యవహారం చేయగా యధావిధిగా గుంటలు పడి ఆమార్గాన వెళ్ళేవారంతా అవస్థలు పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు పేర్కొన్నారు. వెంటనే మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, జిల్లాకౌలురైతుసంఘ నాయకుడు లక్ష్మీపతి, రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, సిపిఎం నాయకులు వాగాల శ్రీహరి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో ఆగని ఇసుక దందా

## పట్టించుకోని అధికారులు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలో అక్రమంగా ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. అందుకు సంబంధించి ఆ రవాణాను నివారించాల్సిన అధికారులు మౌనం పాటించడంతో వారి ఇష్టారాజ్యమైంది. ఫలితంగా వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ వ్యాపారస్తులు ముందుకు సాగుతున్నారు. మర్రిపాడు మండలంలో ఉన్న బొగ్గేరులో ఇసుక సమృద్ధిగా దొరుకుతుంది. ఈ తరుణంలో కృష్ణాపురం బూదవాడ పెగళ్లపాడు చిలకపాడు రాజులపాడు సన్ను వారి పల్లి మర్రిపాడు అల్లంపాడు భీమవరం నందవరం గ్రామాల వద్ద నుంచి ట్రాక్టర్లతో యదేచ్ఛగా ఇసుక రవాణాను సాగిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్ ట్రక్కు ఇసుక విలువ వేలాది రూపాయలు మిగులుస్తోంది. ప్రకృతి వనరుగా దొరికే ఈ ఇసుక వ్యాపారస్తులకు వరంగా మారింది. కనీసం ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలో పన్నును కూడా కట్టకుండా సాగిస్తుండడంతో ప్రతి ఒక్క రూపాయి మిగిల్చుకోగలుగుతున్నారు. దీంతో బొగ్గేర్లో పలు గుంతలు ఏర్పడటమే కాకుండా ప్రభుత్వ ఆదాయాన్ని కూడా గండి పడుతుందని చెప్పవచ్చు. ఈ రవాణాను నియంత్రించాల్సిన అధికారులు మౌనం దాల్చడంతో వ్యాపారస్తులకు మూడు పూలు ఆరు కాయలుగా మారింది. ఎంత తంతు జరుగుతున్న సమ్మెకు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

# వీపీఆర్ను కలిసేందుకు తరలిన టీడీపీ శ్రేణులు



**దుత్తలూరు మేజర్ న్యూస్.(ఉదయగిరి రూరల్),.** నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని కలిసేంద కు మండల కేంద్రమైన దుత్తలూరు నుంచి శుక్రవారం టీడీపీ శ్రేణులు భారీసంఖ్యలో తరలివెళ్లారు. దుత్తలూరుకు చెందిన అన్నంరెడ్డి వినోద్ రె డ్డి ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు.. అభిమానులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. తొలుత దుత్తలూరు గ్రామం, సెంటర్లో భారీగా బాణసంచా పేల్చి వేమిరెడ్డి, కాకర్ల సురేష్ జిందాబాద్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు. సీఎం జగన్మోహన్రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలని, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఘన విజయం సాదించాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తల్లీ,బిడ్డా ఆరోగ్యం కోసమే వైఎస్ఆర్పోషణపక్వాడ్ -సిడిపివో సునీలత







**ఆత్మకూరు,మేజర్న్యూస్:** తల్లీ,బిడ్డా ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అనేక పథకాలు అమలుచేస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత కోరారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని సుందర్నగర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త పి.రాధ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఫోషణఅపక్వాడ్ కార్యక్రమంలో భాగంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈఅవగాహనా కార్యక్రమంలో సునీలత అతిధిగా పాల్గొన్నారు. తల్లీ,బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యంగా పోషణ్పక్వాడ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమలుచేస్తుందని ఆమె వివరించారు. గర్భిణీలు, బాలింతల ఆరోగ్యపరిస్థితిని గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల బరువు,ఎత్తులను ఆమె సరిచూశారు. ఎవరికైనా రక్తహీనత సమస్య ఉందా అని కూడా ఆమె అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీకార్యకర్తలు తయారుచేసి ప్రదర్శించిన పౌష్టికాహారపధార్థాలను పరిశీలించారు.అంగన్వాడీకేంద్ర పరిధిలో గృహసందర్శన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు,బాలింతల ఇళ్ళకు వెళ్ళి పరిశీలించి వారికి ఆరోగ్యసలహాలిచ్చారు. జాగ్రత్తల గురించి వివరించారు. బిడ్డల ఆరోగ్యపరిస్థితిని పరిశీలించారు. ఈసందర్భంగా సునీలత ప్రసంగిస్తూ గర్భిణీలు తగినంతగా పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా సమకూర్చే పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని, దాంతో తల్లీ,బిడ్డలు సుక్షితంగా , ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పౌష్టికాహరలోపం లేకుండేలా పోషణ్పక్వాడ పథకం అమలవుతుందని, ఈ పథకాన్ని సక్రమంగా అంగన్వాడీ కార్యకర్తలు అమలుచేయాలని, గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.స్థానిక అర్బన్పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా మాట్లాడుతూ బిడ్డలకు తల్లిపాలనే ఇవ్వాలని, వ్యాక్సిన్లను నిర్ణీతసమయాల్లో వేయించుకోవాలని సూచించారు. వైఎస్ఆర్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత లబ్దిదారులే వాడుకోవాలని, బాలసంజీవనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ నారాయణమ్మ పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్యకార్యకర్తల ఆరోగ్యసూచనలు తుచ తప్పక పాటించాలని కూడా ఆమె కోరారు. ఈకార్యక్రమంలో హెల్త్సూపర్వైజర్లు సిద్ధం సుధాకర్, పార్వతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పి.రాధ, పి.సుధారాణి, జి.సుప్రజ, డి.పద్మావతి, టి.సునీత, టి.భవాని, టి.దొరసానమ్మ, ఏఎన్ఎం నూర్జహాన్, ఆశా కార్యకర్త పద్మజ, అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకులు, గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవరంలో జగనన్న సురక్ష కార్యక్రమం.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం నాగలవరం పంచాయతీలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోవూరు పల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిని పి.జిహారిక పాల్గొని వైద్య సేవ అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యి వైద్య సేవలు పొందారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# ఆనంను కలిసిన శేషం



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మాజీ మంత్రి మరియు వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామ నారాయన్ రెడ్డిని శుక్రవారం మర్రిపాడు మండల పరిధిలోని పెగళ్లపాడు మాజీ సర్పంచ్ శేషం హజరత్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుజ్జాన్ని అందజేశారు. అదే తరుణంలో తిక్కవరం గ్రామానికి చెందిన గంగవరపు వెంకటేశ్వర్లు నాయుడు మర్రిపాడు గ్రామానికి చెందిన గంగవరపు శ్రీనివాసులు నాయుడులు కూడా ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తమ పంచాయతీల పరిధిలోనే కాకుండా మండలంలో టిడిపి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. టిడిపి అధిష్టానం గుర్తించి తమను ఎంతో అభ్యర్థిగా ఖరారు చేయడం సంతోషకరంగా ఉందని ఆయన ముందు అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ వంతు బాధ్యతగా టిడిపి బలోపేతానికి సాయి శక్తుల కృషి చేస్తామని తెలిపారు.

# డీసీపల్లిలో పొగాకు ధరలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** జిల్లాలోని మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం 322 పొగాకు బేళ్లను రైతులు తీసుకురాగా వాటిలో 316 బాళ్లను వ్యాపారస్తులు కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. 13 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 97,17,155 లక్షల రూపాయల వెచ్చించి 42,248 వేల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర 230 రూపాయలు పలుకుగా కనిష్ట ధర 230 రూపాయలు పలికి సరాసరి మొత్తం మీద 230 రూపాయలుగా నమోదయింది.

## మర్రిపాడులో సెంట్రల్ ఫోర్స్ తో కవాతు



**మర్రిపాడు మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన మర్రిపాడులో నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై స్థానిక ఎస్సై విశ్వనాథ్ రెడ్డి సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీస్ సిబ్బందితో శుక్రవారం కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు సెంట్రల్ పోలీస్ ఫోర్స్ తో పర్యటించి ప్రజలకు రక్షణ కల్పించే దిశగా ఓటర్లకు అవగాహనా కల్పిస్తున్నట్లు తెలిపారు. మరో రెండు మూడు రోజులలో రానున్న ఎన్నికల కోడ్ ను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఎవ్వరు రాజకీయ పార్టీల ప్రలోబాలకు గురికాకుండా శాంతియుత వాతావరణంలో నిర్భయం గా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మర్రిపాడు, తిక్కవరం, పల్లవోలు గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 601 మంది విద్యార్థులు గైర్హాజరు

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**నెల్లూరు జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ (కెమిస్ట్రీ-%శ్రీశ్రీ% ,కామర్స్-%శ్రీశ్రీ%) రెండవ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినవి. ఈ పరీక్షలకు జనరల్ విద్యార్థులు 22,319 మందికి గాను 21,819మంది విద్యార్థులు హాజరైనారు. 500 మంది విద్యార్థులు హాజరు కాలేదు.అలాగే ఒకేషనల్ విద్యార్థులు 461 మందికి గాను 360 మంది విద్యార్థులు హాజరైనారు 101 మంది విద్యార్థులు హాజరు కాలేదు.మొత్తం (జనరల్ ఒకేషనల్)కలిపి 22,780 మంది విద్యార్థులకు గాను 22,179 మంది విద్యార్థులు హాజరైనారు. 601మంది విద్యార్థులు హాజరు కాలేదు.మొత్తం81పరీక్షాకేంద్రాల్లో 69 కేంద్రాల్లో 22700 మంది జనరల్ విద్యార్థులకు రెండవ సంవత్సరం పరీక్షలు నేటితో పూర్తి అయినవి. మిగిలిన 84 మంది జనరల్ మరియు 457 మంది ఒకేషనల్ విద్యార్థులకు 20 వతేది వరకు 12 కేంద్రాల్లో పరీక్షలు జరుగును.పరీక్ష కేంద్రాలను ఆర్ ఐ ఓ డాక్టర్ ఏ శ్రీనివాసులు, డి వి ఈ ఓ, డిఇసి సభ్యులు, స్క్వాడ్ బృందం, బోర్డ్ అబ్జర్వర్స్ పర్యవేక్షించింది.మొత్తం 43 కేంద్రాలను విజిట్ చేయడం జరిగింది.

## మండల పరిషత్ గ్రాంట్ తో ఈద్గా లో అభివృద్ధి పనులు ప్రారంభం..



**ఉదయగిరి మేజర్ న్యూస్.**అభివృద్ధి పనులలో భాగముగా కొత్త బోర్ మరియు ఎంట్రన్స్ ప్రహరీ గోడ పనులు శుక్రవారం ఈద్గా లో దువా చేసి ప్రారంభించారు. ఈద్గా మస్జిద్ మౌలానా సయ్యద్ ఆఫ్రోజ్ పనులు ప్రారంభం ముందు అల్లాహ్ కు ప్రార్ధన చేసి మొదలు పెట్టారు. రంజాన్ మాసం ముగిసే లోపు పనులు పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం మసీదు కమిటీ వారు ఎంపీపీ ములే పద్మజా వినయ్ రెడ్డి ధన్యావాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి సర్పంచ్ యస్ దాని, వైసిపి మండల కన్వీనర్ సీం ఓబుల్ రెడ్డి, ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్, బిట్ 2 ఎంపిటీసీ పెద్ద మస్తాని ఎస్థాని, వర్క్ బోర్డ్ డైరెక్టర్ ఎస్ దాని ,వార్డుమెంబర్ ఉప్పుటూరి శ్రీను,వైసీపీ నాయకులు పెంచలయ్య, సురేష్, సుభాని,ఇతర ముస్లిం యూత్ యువకులు, ముతవల్లి దస్తగిరి సా,జామీయా మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేను స్థానికుడనే..నీవ్వెక్కడ....

### -మేకపాటికి కాకర్ల సూటి ప్రశ్న



**వరికుంటపాడు, మేజర్ న్యూస్:**వరికుంటపాడు మండలంలో శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి అపూర్వ స్పందన లభించింది.మండలం లోని 24పంచాయతీ లలోని గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చారు. పలువురు వైసీపీని వీడి కాకర్ల సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ తన పిలుపును మన్నించి ఇంత మంది ప్రజలు తరలిరావడం చాలా ఆనందంగా ఉందని ఇది తెలుగుదేశం పార్టీ గెలుపుకు సంకేతం అన్నారు.ప్రస్తుతం ఉదయగిరి వైసీపీ సమన్వయకర్తగా ఉన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి పై పూర్తిస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతి కార్యక్రమంలో తన గురించి చులకనగా మాట్లాడటం, అమెరికా నుంచే వచ్చాడు మరల అమెరికాకి వెళ్తాడు అంటూ అనటం మానుకోవాలని హితవు పలికారు.నియోజకవర్గంలో నేను లోకల్ నీదెక్కడ అంటూ సూటిగా ప్రశ్నించారు తాను ట్రస్టు ద్వారా రెండు సంవత్సరాల నుంచి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్నానని నువ్వు ఎవరికైనా ఎప్పుడైనా ఎక్కడైనా ఏమైనా సహాయం చేసావా, చేసి ఉంటే చెప్పు అంటూ ప్రశ్నించారు. అనవసర మాటలు మానుకొని ప్రశాంతంగా ప్రచారం చేసుకోవాలని మాటిమాటికి తనను కెలకటం మంచిది కాదని హెచ్చరించారు. గతంలో తమ నాయకులను ఇబ్బంది పెట్టిన వారిని వదలబోమని ఎవరి లెక్కలు వారికి కచ్చితంగా అధికారంలోకి రాగానే సరి చేస్తామని అన్నారు రాబోవు ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో తనను ప్రజలు గెలిపిస్తారని అయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్రావు,మాజీ మండల కన్వీనర్ అంకయ్య,తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, జనసేన పార్టీ అధ్యక్షులు రసూల్, జడ్పిటిసిమెంబర్ రావెళ్ల నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ ఆంద్రా బాల గురువారెడ్డి, సింగల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, మాజీ జెడ్పిటిసి మెంబర్ భోగినేని శ్రీనివాసులునాయుడు, నాగభూషణం, పుల్లయ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జీతాలు రాక... ఉద్యోగుల అవస్థలు

### అధికారుల తీరుపై అసంతృప్తి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగర మండలంలోని పలు సచివాలయాల సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులకు నేటికీ జీతాలు రాక అవస్థలు పడుతున్నారు.వాలంటీర్లు చేపట్టే సర్వేలపై సరిగ్గా పరివేక్షణ లేదని,నూరు శాతం లక్ష్యాలు నెరవేరలేదని అధికారులు గత నెలలో జీతాల బిల్లు పెట్టకపోవడం జరిగింది.ఈ క్రమంలో ఫిబ్రవరి మాసానికి సంబంధించి రావలసిన జీతాలు రాక ఆవేదన చెందుతున్నారు. అధికారి కించపరిచే మందలింపు స్వభావం కలిగి ఉంటారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.ఈ నేపథ్యంలో ఇదేంటని ప్రశ్నించలేక మౌనంగా రోధిస్తున్నారు. మార్చి ఆరవ తేదీన పలువురు అభ్యర్థనలు విన్నపాలతో ఎంపీడీవో తాజ్ మశ్రుర్ కార్యదర్శులకు జీతాలు పెట్టడం జరిగింది. అలాగే డి డి ఓ గా ఉన్న కార్యదర్శులు దిగువ స్థాయి ఉద్యోగులకు జీతాల బిల్లులు పెట్టారు. అయితే అప్పటినుండి కొందరికి ఇప్పటివరకు జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు లోన్ లకు సంబంధించి నిర్ణీత తేదీన కట్టాల్సిన ఈఎంఐ లు కట్టలేని పరిస్థితి. మరికొందరు బ్యాంకు సిబిల్ కు ఇబ్బంది కలుగుతుంది అన్న భయంతో అధిక వడ్డీలకు నగదు తెచ్చుకొని కుటుంబ అవసరాలకు తోపాటు లోన్ కు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. కేవలం సర్వేను నూరు శాతం చేపట్టలేదని వంకతో ఇలా ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అని సర్వత్ర ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక సర్వే నూరు శాతం చేపట్టాలంటే కొన్ని క్లస్టర్లలో సమస్యలు ఉన్నాయి. సర్వేను చేపట్టే క్రమంలో ఈ కేవైసీ ప్రక్రియ జరగాలి అయితే కొందరు స్థానికంగా ఉండకుండా బ్రతుకు దెరువు కోసం ఇతర జిల్లాలకు ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. ఈ ఇబ్బందితో నూరు శాతం సర్వే కొన్నిచోట్ల చేపట్టలేని పరిస్థితి. మీరు ఏమైనా చేయండి నాకు తెలియదు నూరు శాతం తప్పక కావాల్సిందే అన్న అధికారుల మొండి వైఖరి ఉద్యోగుల ను ఇక్కట్ల పాలు చేసింది.

# రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీతో పొత్తు...

- రాక్షస పాలన అంతమొందించడమే లక్ష్యం
- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో వేమిరెడ్డి పరిచయ కార్యక్రమం
- పాల్గొన్న టీడీపీ, బీజేపీ జిల్లా నేతలు, నాయకులు, కార్యకర్తలు.



**నెల్లూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తు కుదుర్చుకున్న విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో...టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ముందుగా వీరిద్దరికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పరిచయం చేశారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించేందుకే బీజేపీతో టీడీపీ, జనసేన కలిసి ఎన్నికల్లో ముందుకెళుతున్నామని చెప్పారు. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి, సిటీ ఎమ్మెల్యేగా నేను పోటీ చేస్తున్నామని...మీ అందరి సహకారం కావాలని ఆయన అభ్యర్థించారు. టీడీపీ హయాంలోనే కేంద్రం, రాష్ట్రం నుంచి నిధులు తీసుకువచ్చి నెల్లూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఏ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా...దానికి కేంద్ర ప్రభుత్వం సహకారం ఖచ్చితంగా ఉండాల్సిందేనని చెప్పారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం వేమి రెడ్డి మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు నాయకులు అందరూ నా గెలుపుకి కృషి చేయాలని, నేనెప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వంశిధర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ గెలుపు కృషి చేస్తామని, రాష్ట్ర, జిల్లా నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి , రాష్ట్ర సెల్స్ ఇంచార్జ్ పి సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనూరాధ, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్, ఆంజనేయ రెడ్డి ,కమల ,విజయ, రఘునాథరాజు, టీడీపీ, బీజేపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిషింగ్ జట్టి నిర్మాణ పనులు పరిశీలన.

**మత్స్యకారులకు మంచి చేస్తున్నాం..**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.**



**ముత్తుకూరు, మార్చి 15 (మేజర్ న్యూస్)** నేలటూరుపాలెం సముద్ర తీర ప్రాంతాన నిర్మాణంలో ఉన్న మినీ ఫిషింగ్ జెట్టి నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య ఆధ్వర్యంలో ఈ పనులు పరిశీలించారు. మండల పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, స్థానిక వైకాపా నాయకులుశీపా రెడ్డి రామ్మోహన్ రెడ్డి, యువజన విభాగ నాయకులు శీపారెడ్డి జానకిరామి రెడ్డి, వివిధ గ్రామాల అధికారులు హాజరయ్యారు. అదానికృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు 25 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్న పనులను మంత్రి పరిశీలించి తదుపరి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర మత్స్యకారుల కోసం కోట్లాది రూపాయలతో జెట్టి నిర్మాణం చేపడుతుందని త్వరలోనే పూర్తవుతుందని అన్నారు. అనుకున్న గడువులోగా పనులు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎంతో చేశామని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కొంతమంది కంటైనర్ టెర్మినల్ పట్ల ఉద్యమం చేస్తూ కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం పై దాడి చేయడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మరోసారి ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకుంటామన్నారు. రాష్ట్ర మాజీమంత్రి టిడిపి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీరు సరిగా లేదన్నారు. సర్వేపల్లి టికెట్ రాకపోతే ఆ పార్టీ అధిష్టానం వద్దకు వెళ్లి మాట్లాడుకోవాలని తమపై ఆరోపణ చేస్తే ఏమి లాభమని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశాం.... మళ్లీ ఫ్యానుకే ఓటెయ్యండి.



**ముత్తుకూరు మార్చి 15( మేజర్ న్యూస్)** ఐదు సంవత్సరాల పరిపాలనలో ఎంతో అభివృద్ధి చేశామని మరల ప్రజలు ఆదరించి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డినిగెలిపించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం బోడి స్వామి కండ్రిగ గ్రామంలో ఇంటింటి ప్రచారం జరిగింది. మండల ఎంపీపీ గండవరం సుగుణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు సంవత్సరాల పాలనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి వివరాలు సంక్షేమ పథకాలు గురించి తెలియపరుస్తు కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండవరం మాట్లాడారు. చేసిన అభివృద్ధి సంక్షేమం చూసి మంచికి ఓటేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లతో గ్యాస్ లబ్ధిదారులను దోచేస్తున్నారు.

**ఆగ్రహం వ్యక్తం చేసిన లబ్ధిదారులు, బిజెపి నాయకులు.**




**ముత్తుకూరు , మార్చి 15( మేజర్ న్యూస్)** గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు లబ్ధిదారుల నుండి గ్యాస్ ధర కంటే అదనంగా అక్రమ వసూళ్లు చేస్తున్నారని దీంతో దోచేసుకుంటున్నారని ఆదిత్య ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యంపై లబ్ధిదారులతోపాటు భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం గోడౌన్ వద్ద లబ్ధిదారులు ఆందోళన చేశారు. ఈ ఆందోళనకు భారతీయ జనతా పార్టీ సంఘీభావం తెలిపింది. సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, అధ్యక్షులు సంపత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శివ, మరి కొంతమంది హాజరయ్యారు. ఈ నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేశారు. ఉజ్వల యోజన పథకాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. సకాలంలో కనెక్షన్లు ఇవ్వడం లేదని ఇదేమి దారుణం అంటూ మండిపడ్డారు. సిలిండర్ పై 60 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ లక్షలకు లక్షలు దండుకుంటూ లబ్ధిదారుల చెమటను పీలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సిబ్బందికి నాయకులకు మధ్య వాదోపవాదాలు జరిగినాయి. ఇక మీదట తప్పులు చేయమని చెప్పడంతో ఆందోళన విరమణ జరిగింది

# మండల తెలుగుదేశం పార్టీ ఏ విస్తృత స్థాయి (ఆత్మీయ) సమావేశం పరిచయ కార్యక్రమం

**-మేకపాటికి కాకర్ల సూటి ప్రశ్న**



**కొండాపురం మేజర్ న్యూస్:** మండలంలో పార్లపల్లి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం ఆధ్వర్యంలోశుక్రవారం ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి అపూర్వ స్పందన లభించింది.మండలం లోని 19పంచాయతీ లలోని గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చారు. . ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ తన పిలుపును మన్నించి ఇంత మంది ప్రజలు తరలిరావడం చాలా ఆనందంగా ఉందని ఇది తెలుగుదేశం పార్టీ గెలుపుకు సంకేతం అన్నారు.ప్రస్తుతం ఉదయగిరి వైసీపీ సమన్వయకర్తగా ఉన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి పై పూర్తిస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతి కార్యక్రమంలో తన గురించి చులకనగా మాట్లాడటం, అమెరికా నుంచే వచ్చాడు మరల అమెరికాకే వెళ్తాడు అంటూ అనటం మానుకోవాలని హితవు పలికారు.నియోజకవర్గంలో నేను లోకల్ నీదెక్కడ అంటూ సూటిగా ప్రశ్నించారు తాను ట్రస్టు ద్వారా రెండు సంవత్సరాల నుంచి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్నానని నువ్వు ఎవరికైనా ఎప్పుడైనా ఎక్కడైనా ఏమైనా సహాయం చేసావా, చేసి ఉంటే చెప్పు అంటూ ప్రశ్నించారు. అనవసర మాటలు మానుకొని ప్రశాంతంగా ప్రచారం చేసుకోవాలని మాటిమాటికి తనను కెలకటం మంచిది కాదని హెచ్చరించారు. గతంలో తమ నాయకులను ఇబ్బంది పెట్టిన వారిని వదలబోమని ఎవరి లెక్కలు వారికి కచ్చితంగా అధికారంలోకి రాగానే సరి చేస్తామని అన్నారు రాబోవు ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో తనను ప్రజలు గెలిపిస్తారని అయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ గద్దె రాగయ్య జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పోలినేని రమేష్ యారవ కిష్టయ్య చెరుకు వెంకటాద్రి నాయుడు బీమవరపాడు మాజీ సర్పంచ్ చాగంటి కృష్ణ కొండాపురం సర్పంచ్ బద్దిపూడి మాచర్ల కొండాపురం ఉప సర్పంచ్ వేములపాటి మణికుమార్

## మాజీ ఎమ్మెల్యే విష్ణుని కలిసిన వంటేరు వేణుగోపాల్ రెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అల్లూరులో తన నివాసంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి కలిశారు 2024 అసెంబ్లీ ఎన్నికల గురించి చర్చించుకున్నారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎంపీ అభ్యర్థి అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి తన ప్రయాణం తను ప్రయాణం చేసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే రాజకీయాల గురించి , జరగబోవు పరిణామాల గురించి పార్టీల అధిష్టానాల నిర్ణయాలపై ప్రధాన అంశంగా చర్చించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి , వేణుగోపాల్ రెడ్డితో పలు విషయాలను పంచుకున్నారు. ప్రజల మనిషిగా ప్రజాక్షేత్రంలో ఉంటానని కచ్చితంగా తను పోటీకి సిద్ధమని కాటంరెడ్డి తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఖాజా రహమతుల్లా



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయమైన ఇందిరా భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి అన్ని మండలాల అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసారు ఈ సందర్భంగా అనుమసముద్రం పేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా షేక్ ఖాజా రహమతుల్లాకు నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డికి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ చేవూరు శ్రీధర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారుమండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తానని జాతీయస్థాయి నాయకులైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ , మా యువ నాయకులు రాహుల్ గాంధీ, మా యువనాయకి శ్రీమతి ప్రియాంక గాంధీ మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలుకు కృషి చేస్తానని తెలిపారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**దుత్తలూరుమేజర్ న్యూస్ ( ఉదయగిరి).** స్థానిక కమ్మవారిపాళెం సొసైటీ పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తెడుపాడు, భైరవరం, నర్రవాడ రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఆయా కేంద్రాల్లో ఈ-క్రాప్ నమోదు చేసుకొన్న రైతులు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్-ఏ రకం క్వింటా రూ.2,208, పుట్టి రూ.18,752. సాధారణ రకం క్వింటా రూ.రూ.2,183, పుట్టి రూ.18,555 లకు కొనుగోలు చేయడం జర గుతుందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఆర్.యశోద, మండల వ్యవసాయాధికారి ఎన్.వెంకటసుబ్బారెడ్డి, సీఈవో లోక్నాద్ రెడ్డి, సిబ్బంది, రైతు లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా గెలిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా - వి పి ఆర్





తాను ఎంపీగా ఎన్నికైతే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని అనిల్ గార్డెన్స్ లో... మాజీ మంత్రి, సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యులు, నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు తదితరులు విచ్చేశారు. ముందుగా వీరికి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం అట్టహాసంగా ఎన్నికల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో తాను ఎంపీ గా ఎన్నికైతే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామన్నారు. కేంద్రం నుంచి నిధుల రాబట్టి నెల్లూరు సిటీని, జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. సిస్టం ఎస్టాబ్లిష్ చేయడంలో పొంగూరు నారాయణ గారిని  అందరూ చూసి నేర్చుకోవాలని... ఆయన ఇనిస్టిట్యూట్ లాగా రాజకీయం చేస్తున్నారని కొనియాడారు. నారాయణ సిస్టంలో గెలుపు తధ్యమని చెప్పారు. రాజకీయ నాయకులందరూ ఇలాంటి సిస్టం పెట్టుకుంటే అన్ని లీగల్...నో ఇల్లీగల్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే నెల్లూరు సిటీలో భారీ మెజారిటీతో నారాయణ గెలవబోతున్నారని జోష్యం చెప్పారు. నారాయణ,నేను సేవ చేయడానికే వచ్చామన్నారు. త్వరలోనే మన ప్రభుత్వం రాబోతుందన్నారు. ఇద్దరం కలిసి జిల్లాని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమికి అండగా నిలిచి... ఎంపీగా నన్ను, ఎమ్మెల్యేగా నారాయని గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.అనంతరం ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవలు, ధాతృత్వం, ఔదార్యం వంటి అంశాలతో కరపత్రం విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్.., కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు.. మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా నాయుడు, నారాయణ విద్యా సంస్థల జిఎం విజయభాస్కర్ రెడ్డి ..పెద్ద సంఖ్యలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**- సిస్టం ఎస్టాబ్లిష్ చేయడంలో నారాయణ గారు ఆదర్శం**

**- డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదు...ప్రజా సేవ కోసమే వచ్చాం**

**- నెల్లూరు సిటీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం**

**- అట్టహాసంగా ఎన్నికల టీడీపీ ప్రచార కరపత్రాలు ఆవిష్కరణ**

**- పాల్గొన్న టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు**



# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-నియోజకవర్గ పరిశీలకులు,కోఆర్డినేటర్లకు పిలుపునిచ్చున ఎంపి విజయసాయిరెడ్డి**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో  నెల్లూరు పార్లమెంటు.,దాని పరిధిలోని అసెంబ్లీ స్థానాలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పని  చెయాలని నెల్లూరు పార్లమెంటు సమన్వయకర్త, ఎంపి శ్రీ విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో పార్లమెంటు పరిధిలోని  నియోజకవర్గాల పరిశీలకులు, కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాలుగా ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఎన్నికల కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి,  పార్టీలోని ఇతర నాయకులతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ పరిశీలకులు, కోఆర్డినేటర్లపై ప్రధానంగా ఉందన్నారు.. ఎన్నికలకు బూత్ కమిటిలు చాలా కీలకం కావున  వివిధ నియోజకవర్గాలలో పెండింగ్ లో ఉన్న బూత్ కమిటిలను త్వరగా పూర్తి చేయాలని కోరారు..పార్లమెంటు స్థాయిలో పార్టీ మేనిఫెస్టో తయారు చేసేందుకు  సూచనలు ఇవ్వాలని వారిని కోరారు.. క్షేత్ర స్థాయిలో  ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను  తిప్పికొట్టే ప్రణాళికలను సిద్దం చేయాలన్నారు. నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచార సమావేశాలను ఎలా నిర్వహించాలో కూడా కసరత్తు చేయాలన్నారు...ఈ సమావేశాలను పార్లమెంటు సభ్యులు,నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి,బల్లి కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి.






**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలవించినాయి వివిధ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ, విలువలతో కూడిన విద్యను అందించే లక్ష్యంతో ఈ పాఠశాల ఉన్నత ప్రమాణాలతో ముందుకు సాగడం హర్షనీయమని సంతోషించదగ్గమని తెలిపారు. ఇందుకు కృషి చేస్తున్న బోధన సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రజ్యోతి %తీంతీ% ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి పరిపాలన అధికారి ఆర్ వి రమణ రెడ్డి శ్రీశైలం బోర్డు సభ్యుడు జగదీశ్ రెడ్డి వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు కుందుర్తి శ్రీనివాసులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేదురుమల్లికి  వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి అసమ్మతి సెగ



**రాపూరు మేజర్ న్యూస్** వెంకటగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల వైఎస్ఆర్సిపి నాయకులుమంత్రితిరుపతి రీజనల్ ఇంచార్జ్ పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డి ని తిరుపతి ఎయిర్పోర్ట్ లో కలిసి వెంకటగిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రామ్ కుమార్ రెడ్డికి టికెట్టు ఇస్తే ఆయన గెలుపుకు అతనితో కలిసి పని చేయలేమని అతని వల్ల మేము ఎన్నో అవమానాలు భరించామని పేర్కొన్నారు.వీరిలో రాపూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు పెంచలకోన మాజీ చైర్మన్  చెన్ను తిరిపాలరెడ్డి, నల్లమడ్ల వెంకటరమణారెడ్డి, చెన్ను భాస్కర్ రెడ్డి, రాపూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కుమ్మరి గుంట ప్రసన్న, రాపూరు మండల జడ్పిటిసి చిగురుపాటి ప్రసన్న, ( జిల్లా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ ) పెనుబర్తి తిరుపాల్రెడ్డి, మారం రెడ్డి మధు రెడ్డివెంకటగిరి నుండి కలిమిలి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గం మాదిగలు. రామ్ కుమార్ రెడ్డి ఇన్చార్జి గా వచ్చినప్పటినుండి మాదిగలపై వివక్ష చూపుతున్నారని రాపూరు ఎంపీపీ, జడ్పిటిసి మాదిగ మహిళలు ఉంటే ఎక్కడ సభలు సమావేశాలు జరిగిన  పార్టీ కార్యక్రమాలు జరిగిన వారికి పిలుపు రావడం లేదు విజయవాడ స్వరాజ్ మైదానంలో 125 అడుగుల ఎత్తున అంబేద్కర్ విగ్రహావిష్కరణకు  రాపూరు మండలం నుండి ఒక్క మాదిగ బిడ్డకు కూడా పిలుపు రాలేదు ఈ విషయాలపై ఎమ్మార్పీఎస్ ముఖ్య నేతలు రామ్ కుమార్ రెడ్డికి టికెట్ ఇస్తే ఓడించడానికి గట్టిగా ప్రయత్నించే సూచనలు కనబడుతున్నాయి